ధ్వని పరిణామాలు

వ్యాఖ్యాత

డా. రామక పాండురంగ శర్మ

గమనించండి

- నేను కైనారం (కరీంనగర్) పోతున్నాను.
- చెల్ర (చెరువులో) నీళ్ళే లేవు.
- మక్కంకులు (మక్క కంకులు) అమ్ముతున్నారు.
- విధ్యార్తులు (విద్యార్థులు) బాగా చదువుకోవాలి.
- మా తల్లిదండ్రులకు షష్ఠిపూర్తి (షష్టిపూర్తి) చేశాము.
- ఈసారి మా భావిలో (బావిలో) పైదాకా నీళ్ళు వచ్చాయి

ఇదీ వరుస ....

- భాషలో సంభవించే పరిమాణాలు
- ధ్వని పరిణామాలు – నిర్వచనం
- ధ్వని పరిణామాలు – కారణాలు
- ధ్వని పరిణామాలు – అధ్యయన చరిత్ర
- ధ్వని పరిణామాలు
- ధ్వని పరిణామాలు – విభేదాలు

భాషలో పరిణామాలు

1. ధ్వని(శబ్ద)పరిణామం Phonetic change (యాత్ర > జాతర)
2. అర్థ పరిణామం Semantic Change (ఆలు ‘స్త్రీ’/‘భార్య’)
3. శబ్దార్థ పరిణామం Phonosemantic change (యోగి > జోగి, ఋషి/బిచ్చగాడు)

ధ్వని పరిణామాలు - నిర్వచనం

- ఒకభాషలో ఒకకాలంలో ఉన్న ధ్వని తరువాతకాలంలో ఒకటిగాని అంతకన్న ఎక్కువగాని ధ్వనులుగా మారడాన్ని ధ్వనిపరిణామం (Sond change) అంటారు. - పి యస్ సుబ్రహ్మణ్యం.
- జీవద్భాషలో ఒక కాలంలో ఉన్నధ్వని తరువాత కాలంలో వేరే ధ్వనిగా మారడాన్ని ధ్వనిపరిణామం (Phonetic change) అనవచ్చు.

ధ్వని పరిణామాలు – కారణాలు


1. అవయవలోపం
   a) చక్కగా పలుకలేకపోవడం (డిడ్డ(నిన్న), నీతు (నీకు)
   b) చక్కగా వినకపోవడం
2. సుఖాభిలాష (భక్తి > బత్తి)
3. ప్రయత్నలాఘవం (మక్క+కంకి > మక్కంకి)
4. ఉచ్చారణ సౌకర్యం (వాని+ఇల్లు >వానియిల్లు)
5. వేగంగా మాట్లాడడం (వాడు+ఎవడు>వాడెవడు
6. చదువురాకపోవడం (అవిద్య) (జగదాంబ, ప్రశ్నాపత్రము, వాగానుశాసనుడు, వృత్యానుప్రాస)
7. ఆత్మ ప్రదర్శన / ఆత్మోత్కర్ష (భావి, షష్ఠిపూర్తి)
8. భౌగోళిక, వాతావరణ పరిస్థితులు (స్వరగవరగః)
9. లిపిదోషాలు (సురేష్, మితృడు)


అధ్యయన చరిత్ర


1. అత్యంతప్రాచీనకాలంలో వేదాంగాలైన శీక్షా,ప్రాతిశాఖ్యలలో ధ్వని ఉత్పత్తి-స్థాన, కరణ, ప్రయత్నాలు, సంధులు పేర్కొనబడ్డాయి.
2. క్రీ.పూ. 7,8 శతాబ్దులనాటి నిరుక్తంలో ధ్వనివిపరిణామాలు పేర్కొనబడ్డాయి.
3. సంస్కృతంనుంచి పరిణమించిన ప్రాకృతభాషల వ్యాకరణ రచయితలు సంస్కృత ధ్వనులు ప్రాకృతానికి మరే క్రమంలో జరిగే ధ్వనిపరిణామాలను విపులంగా పేర్కొన్నారు. హేమచంద్రుడు (12వ శతాబ్దం, శబ్దానుశాసనం), త్రివిక్రమదేవుడు (13వ శతాబ్దం, ప్రాకృత యాకరణం) ఆద్యులు.
4. ఆధునిక భాషాశాస్త్రంలో 16వ శతాబ్దికి చెందిన క్లాడియా టోలెమే (Cloudio Tolomet,1492-1555) అనే ఇటలీ దేశస్థుడు ధ్వనిపరిణామం స్వభావాన్ని మొట్టమొదటగా కనుగొని దాన్ని చక్కగా వివరించారు
5. తర్వాతి కాలంలో రాస్క్,గ్రిమ్,గ్రాస్మన్, వెర్నర్, ఆగస్ట్, లెస్కిన్,కార్ల్ బ్రూగ్ మన్ మొ. కృషి చేశారు.


ధ్వని పరిణామాలు

- వర్ణాగమో వర్ణవిపర్యయశ్చ
  ద్వౌ చాపరౌ వర్ణవికారనాశౌ ।   -నిరుక్తమ్.
- వర్ణాగమం (శ్రీ > సిరి)
- వర్ణవిపర్యయం (నవ్వులాట > నవ్వుటాల)
- వర్ణవికారం (అగ్ని > అగ్గి)
- వర్ణ నాశం (మక్క+కంకి > మక్కంకి)


వర్ణాగమం
స్వర
వ్యంజన
స్వరవ్యంజన
ఆది
మధ్య
అంత్య
ఆది
మధ్య
అంత్య


వర్ణవిపర్యయం
స్వర
వ్యంజన


వర్ణ వికారం
సమీకరణం
వర్ణవిభేదనము
ఇతరములు
స్వర
వ్యంజన
సామ్యము
అనుచితవిభాగం
పూర్వ
పర
పూర్వ
పర
Teluguthesis.com


వర్ణలోపం
స్వర
వ్యంజన
స్వరవ్యంజన
సదృశవర్ణ లోపం
లోపదీర్ఘం
ఆది
మధ్య
అంత్య
ఆది
మధ్య
అంత్య
ఆది
మధ్య
అంత్య

ఇంత వరకు...

- భాషలో సంభవించే పరిమాణాలు
- ధ్వని పరిణామాలు – నిర్వచనం
- ధ్వని పరిణామాలు – కారణాలు
- ధ్వని పరిణామాలు – అధ్యయన చరిత్ర
- ధ్వని పరిణామాలు - భేదాలు
- ధ్వని పరిణామాలు – విభేదాలు

ధన్యవాదాలతో ....

డా. రామక పాండురంగ శర్మ

ఇది

Academy.TeluguThesis.com

వారి సమర్పణ